**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25.09.2018.**

# హత్య కేసులో సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితునికి యావజ్జీవ కఠిన ఖారాగార శిక్ష మరియు రూ. 2,500 జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.188/2017 సెక్షన్ 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన నెల్లూరుకు చెందిన జాడా పౌలురాజు(33)పై ది.25.09.2018న 13వ అడిషిలన్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఇంచార్జ్ కోర్టు 12వ అడిషినల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్డులో నేరం రుజువైనందున నిందితుడుకి యావజ్జీవ కఠిన ఖారాగార శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ వి.ఆర్.ఓ అర్బన్ యమ్.డి.సైయద్ బాజీ అను వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఏలూరు రోడ్డు బాటా షోరూమ్ దగ్గర ది.02.06.2017న ఫుట్‌పాత్ మీద పడుకుని ఉన్న రాజు అలియాస్ ఎర్రగడ్డ అను అతను రోజువారి పనులు చేసి వచ్చి పడుకున్న వ్యక్తిని తనతో పాటు పనిచేసే పై నిందితుడు పాత గొడవలను మనసులో పెట్టుకుని అతన్ని ఎలాగైనా అంతమొందించాలనే ఉద్దేశ్యంతో రాత్రి సుమారు 2 గంట సమయంలో కాంక్రీట్ రాయితో పడుకున్న రాజు తలపైన కొట్టి ఎవరికీ అనుమానం రాకుండా అక్కడ నుండి పారిపోవడం జరిగింది. రాజు రక్తపు గాయాలు అవ్వడంతో అతన్ని చుట్టుప్రక్కల వారు గమనించి వెంటనే 108లో విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళి జాయిన్ చేయగా రాజు చికిత్సపొందుతూ చనిపోవడం జరిగింది.

ఈ క్రమంలో వి.ఆర్.ఓ అర్బన్ యమ్.డి.సైయద్ బాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కె.గిరిబాబు గారు కేసు నమోదు చేయగా ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.వినయ్ మోహన్ గారు కేసును దార్యప్తు చేయడం జరిగింది. ఈ కేసులో సీసీ ఫుట్టేజ్ ఆదారంగా నిందితుడైన నెల్లూరుకు చెందిన జాడా పౌలురాజు(33)ను ది.08.06.2017న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి 14 మంది సాక్షులను మరియు సీసీ ఫుట్టేజ్ ఆధారంగా ప్రాసిక్యూషన్ తరపున అదనపు పిపి శ్రీ ధరణికోట శ్రీనివాస్ గారు వాదనలు వినిపించగా, నిందితుడైన నెల్లూరుకు చెందిన జాడా పౌలురాజు(33)పై నేరం రుజువు కావడంతో 13వ అడిషిలన్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఇంచార్జ్ కోర్టు 12వ అడిషినల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ టి.వేణుగోపాలరావు గారు ది.25.9.18న నిందితునకు యావజ్జీవ కఠిన ఖారాగార శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --